# ఒక ఆత్మ కథ

టి. జగన్నాథం



అసలు నే నా సమావేశానికి అనాహూతుడిని.

కానీ నా కున్న ఉత్సుకత ప్రమీలని గురించి మా రమణి చెప్పిన విచిత్రమైన విషయాలు నన్నా సమయానికి అక్కడికి తీసుకుపోయినాయి. అది అసుర సంధ్యా సమయం. దినకరుడు అస్తమించినా నిశీథి ఇంకా అధికారానికి రాని సంధి. ప్రమీల వాళ్ళ ఇంట్లో మేడపైన చిన్న గదిలో ఏర్పాటయింది కార్యక్రమం. ఆ గదిలో చాలీ చాలని వెలుగు నిస్తున్న ఒకే ఒక ఎర్ర జీరో బల్బు తదుపరి కార్యక్రమానికి సూచీప్రాయంగా ఉంది. మధ్యలో ప్రమీల, చుట్టూ ఇద్దరమ్మాయిలు—అందులో రమణి కాక మరి ముగ్గురు కుర్రాళ్ళున్నారు. రమణి తప్ప ఎవరి పరిచయమూ లేదు నాకు.

నేను ప్రవేశిస్తూనే "మా అన్నయ్య—హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్లో అసిస్టెంట్ సర్జన్" అంది రమణి క్లుప్తంగా. ప్రమీల, తదితరులు మౌనంగా తల లూపారు. ఆహ్వానమూ లేదు, నిరసనా లేదు. నా రాకకు అనిపించింది ఆ శిరః కంపన. చాప మీద కూర్చుంటూ చుట్టూ చూశాను. ఎందుకో వాతావరణ మంతా అసహజంగా, ఛార్జ్‌డ్‌గా ఉన్నట్టూ, ఊపి రాడనట్టూ తోచింది. ప్రమీలను గమనించి చూశాను. కళ్ళు చెదిరే అంద మామెది. చిక్కి శల్యమై కనబడుతూంది. కాని కళ్ళలో ఏదో చిత్రమైన వెలుగూ, దీక్షతో కూడిన ఏకాగ్రతా కనబడ్డట్టయింది. నా కేసి దీక్షగా చూస్తే హిప్నటైజ్ అయిపోతా ననిపించింది. బలవంతాన చూపు మరల్చుకుని రమణిని చూశాను. ఆమె నన్నే చూస్తూంది. "ఏమంటావు మరి?" అన్నట్లున్నాయి ఆమె చూపులు. తల పంకించాను చూద్దామన్నట్టు.

ప్రమీల ముందున్న వస్తు సముదాయాని కేసి చూశాను. ఒక పెద్ద తెల్ల కాగితం. ఆంగ్లంలో ఏ నుండి జడ్ దాకా అక్షరాలు అర్ధచంద్రాకారంలో ఒకో అక్షరం ఒకో చిన్న వృత్తంలో రాయబడి ఉన్నాయి. మధ్య పేనాని క్యాప్ తెరవకుండా పెట్టుకుంది ప్రమీల. ఆమె కిరు వైపులా పెన్నూ, పేపర్లూ పట్టుకుని తదితరులూ. ప్రమీల నిశ్చలంగా కూర్చుని ఉంది. ఆ పేపరు వైపు చూస్తూందే కాని ఆమెకు బాహిరమైన స్పృహ చాలా తక్కువని

ఏర్పాటు చెయ్యండి. ఈ రాత్రి డ్యూటీ ఈ రోజుతో ముగుస్తుంది. కొంత టైమ్ కలిసొస్తే ప్రయత్నించ వచ్చు" అన్నాను.

మరునాటి రోజు నా కోరిక పైన మరో సెషన్ ఏర్పాటు చెయ్యబడింది. ప్రమీల ఆరోగ్యం చక్కబడా లంటే ఈ వ్యవహారం అంతు తేలాలి. మా చీఫ్ పారాసైకాలజీలో బాగా కృషి చేసిన వాడు. మరునాటి సెషన్‌లో ఎలా మసులుకోవాలో కాస్త విశదీకరించి ఆయన్నీ నా అతిథిగా ఆ సాయంత్రం సెషన్‌కి తీసుకొచ్చాను. ఆయన ఇంతకు ముందే ఇటువంటివి కాకపోయినా ఆత్మల్ని ఆహ్వానించి ప్రశ్నించే వ్యవహారాన్ని బాగా చూశారట. అందుకే నా ఆహ్వానాన్ని సంతోషంగా అంగీకరించారు.

మామూలుగానే మొదలైంది సెషన్. ఆ రోజు ఎక్కువ ప్రయత్నం లేకుండా మా సన్నిధికి రాగలిగింది ప్రమీల ఫ్రెండ్ అయిన స్పిరిట్.

మేము ప్రశ్నించకుండానే తెలియజేసింది... తెలియజెయ్యటం అంటే ప్రమీల చేతిలోని పెన్ కదులుతున్నట్టుగా అక్షరాలు రాసుకుని పోవటం, వాటిని కలిపి చదువుకోవటం అన్నమాట—నా గురించి మా చీఫ్ రెడ్డిగారిని గురించి నేను ఆశ్చర్యపోయాను. ఎందుకంటే రెడ్డిగారు ఒక్కడికా సమయాని కొస్తున్నట్టు ఎవరికీ తెలీదు. నేనే కావాలని ఎవరికీ తెలియనివ్వలేదు. అలాంటిది ఆ స్పిరిట్ చక్కగా ఆయన్ని పేరు పెట్టి ఆహ్వానించేంది—నా ప్రశ్నలకు [illegible]లిస్తూ ఆయన క్వాలిఫికేషన్స్. ఇంతకు ముందు ఎక్కడెక్కడ పని చేసిందీ, ఈ సెషన్స్ కాయడం రావటం ఎలా జరిగిందీ మొదలైన వివరాలు మాటకి మాట పొల్లు సరిగా చెప్పింది.

"ఫ్రెండ్. అలాగే నువ్వెవరో నాకు చెప్పటం ధర్మం కదా" అని రెడ్డి ప్రశ్నించారు.

"ఈ ధర్మాలా, మర్యాదలూ నాకు వర్తించవు. మీ ప్రశ్నకు జవాబు ఇప్పుడప్పుడే చెప్పను. అనవసరం" అని సమాధానం వచ్చింది.

"నువ్వు ఏం కోరుతున్నావ్?" ప్రశ్న రెడ్డిగారిది.

"నన్ను మనసారా కోరి ఆహ్వానిస్తున్నారు కనుక రావటం, వారికి సహాయం చెయ్యటం నా అభిలాష." ఆత్మ సమాధానం.

"ఎలాటి సహాయం?" ప్రశ్న.

"వారి భవిష్యత్తును గూర్చి ఏదైనా నాకు అవసరమనిపించినంత వరకూ సూచన లిస్తాను. ఒక మంచి స్నేహితుడుగా సాన్నిహిత్యాన్ని కోరుతాను." జవాబు.

"మరి ప్రమీల ఆరోగ్యం ఎందుకు చెడింది?" మౌనం.

"ప్రమీలకు నీ మూలంగా ఎలాంటి హాని జరగదని హామీ ఉన్నట్లు భావించ వచ్చునా?" ప్రశ్న. మౌనం.

ఈ ప్రశ్న మళ్ళీ మళ్ళీ రిపీట్ చెయ్యబడింది. మాటేగా జవాబు రాలేదు. ఉన్నట్టుండి "నా టైమ్ అయిపోయింది" అని స్పిరిట్ అక్కణ్ణుంచి తప్పుకుంది. జరిగినదంతా ప్రమీలకు తెలియజేశాము.

తరువాతి సెషన్స్ రెడ్డిగారి సమక్షంలోనే జరుపబడ్డాయి.

"మీకు ప్రమీలతో పరిచయం ఎలా జరిగింది?" నా ప్రశ్న. చాలా సార్లు ఈ ప్రశ్నకు మౌనమే సమాధానం లభించింది.

ఒకసారి ఎలాగో పో.

"నా వ్యక్తిగతమైనయిన విషయాల్ని గూర్చి ప్రశ్నించ వద్దు. అయినా ఈ ప్రశ్నకి సమాధానం ప్రమీల నాకు తన స్కూల్ డేస్‌లో ఉండగానే తెలుసు" అని జవాబు వచ్చింది.

మరోసారి సెషన్స్‌లో డొంక తిరుగుడుగా హాస్పిటల్స్ రోగాలు గురించి ప్రమీల సహాధ్యాయుల గురించి ప్రశ్నిస్తూ ఆ ఆత్మని తన హాబీలు ఇంటరెస్ట్స్ అడిగాము. తన కిప్పుడు ప్రమీలనీ ఆమె ద్వారా మమ్మల్నీ కలుసుకోవటం తప్ప వేరే హాబీలు లేవని జవాబు దొరికింది.

"ఇంతకు ముందు?"

"టెన్నిస్ ఆడేవాణ్ణి. క్రికెట్ అంటే గొప్ప మోజు" అని తెలియజేసింది.

ఇంతకు మించి వ్యక్తిగతమైన ఏ సమాచారమూ లభించ లేదు.

తరవాత ప్రమీల గత జీవితాన్ని గురించి ఆరా తీశాము. నిజానికి ఇదంతా చాలా కాలమూ, ఖర్చూ ఉన్న వ్యవహారం. అందుకే నాకూ రెడ్డిగారికీ సమయం దొరకటమూ అదీ సులభంగా జరగకపోవటాన్న కొంత కాలం పట్టింది. నా పట్టుదలతో అది కాస్త ముందు కెళ్ళింది.

ప్రమీల హైస్కూలు చదివిన రోజులన్నీ అదృష్టవశాత్తు వాళ్ళ నాన్నగారు ఉద్యోగరీత్యా మాకు అరవై మైళ్ళ దూరంలో ఒక తాలూకా హెడ్ క్వార్టర్స్‌లో ఉండేవారు. ప్రస్తుతం అక్కడి మెడికల్ ఆఫీసర్ నాకు క్లాస్‌మేటూ, మా చీఫ్‌కి స్టూడెంటూ కావటాన్న మా పరిశోధన కాస్త సులువైంది. పైగా ఇప్పటికీ ప్రమీల కుటుంబానికి మంచి స్నేహితు లున్నారు.

వాళ్ళని ప్రశ్నించటం జాగ్రత్తగా చెయ్యాల్సొచ్చింది. ఏమంటే, ఒక రిద్దరు మా ప్రశ్నలకు "ఎందు కిలా అడుగుతున్నారు? ఆయన కేం జరిగింది? ప్రమీలని గురించి ఎందుకని వాకబు చేస్తున్నారు?" అని అనుమానాలు వెలిబుచ్చారు కూడా. అందుకే ఒకేసారి కాకుండా, ఒకే వ్యక్తిని కాకుండా చూసి సమాచారం సేకరించాల్సొచ్చింది. దీని కోసం మూడు మార్లు ఆ వూరెళ్ళాల్సొచ్చింది.

ఈ మధ్య రెండు సెషన్స్ జరిగాయి. ప్రమీల ఇంట్లో. చివరి సెషన్‌లో ఆ ఆత్మ సూటిగా ప్రస్తావించింది.

"నన్ను గురించి వివరాలు సేకరించటానికి చాలా ప్రయాస పడుతున్నారు. త్వరలో మీ [illegible] కనుక్కుంటారు. అసలు నేను మిమ్మల్ని మొదటే దూర ముంచాల్సి ఉండేది. సరే, మీకు శ్రమ తప్పించ టానికి నేనే అన్ని విషయాలూ చెబుతాను. నేను అగ్రికల్చర్‌లో బి. ఎస్‌సి. డిగ్రీ తీసుకుంటూనే ఆ వూళ్ళో డిమాన్‌స్ట్రేటర్‌గా పోస్టయ్యాను. క్రికెట్ ఆడటానికి ప్రమీలా వాళ్ళ స్కూల్ కెళ్ళేవాణ్ణి. అప్పుడే ఆమెని మనసారా ప్రేమించాను. కానీ నాలో సహజంగా ఉన్న పిరికితనం వల్లా, నేను ముందుకు వద్దా కులాల తేడా వల్ల మా పెళ్ళి జరుగుతుందన్న ఆశ లేకందునా మౌనం వహించాను. దురదృష్ట వశాత్తు ఆ రోజుల్లోనే పాము కాటుకు గురై అర్ధాంతరంగా మరణించింది నా భౌతిక కాయం. తరవాత అలా అలా తిరుగుతూ అనంతపురం పి. జి. సెంటర్‌లో ప్రమీలని ట్రేస్ చేశాను. అదృష్టవశాత్తూ అమే నన్నాహ్వానించటంతో సులభంగా అమెతో కాంటాక్ట్ ఏర్పరుచుకున్నాను. ఆ పరిచయమూ, ఆమె సాహచర్యమూ నా కెంతో తృప్తి నిచ్చాయి.

ఆమెకు కీడు చెయ్యాలన్న ఉద్దేశమైతే నాకు లేదు కాని, నా సాహచర్యం ఆమెకి హాని కలిగించి తీరుతుంది. ఇక మీదట ఆమెని కాని, మిమ్మల్నెవర్ని కాని కలుసుకోను. గుడ్ బై ఫ్రెండ్స్." ప్రమీల స్పృహ తప్పి పడిపోయింది.

తరవాత రోజుల్లో మా ట్రీట్‌మెంట్ కి చక్కగా రెస్పాండై ప్రమీల ఆరోగ్యం చక్కబడింది. ★

